

వాడిన
పూలు
వికసించాయి




కోదండరావుగారికి సంతోషం వచ్చినా, కారం వచ్చినా, పట్టలేరు. అది వెంటనే గట్టుతెగిన ప్రవాహంలా పైకి ప్రవహించవలసిందే. ప్రొద్దున్న లేచి స్నానం, జపం, కాఫీ తాగడం అయ్యాక ఒక పది నిముషాలు ఓపిక పట్టారు, బలరాం గది తలుపు తెరుస్తాడేమో అని. అప్పటికే ఏడున్నర అయింది.

ఇటూ, అటూ కొద్దిసేపు పచారుచేసి, మరి ఆగలేక వెళ్ళి బలరాం గదితలుపు తట్టారు. అప్పుడే, బలవంతంగా—మూసుకుపోతున్న కళ్లను—తెరుస్తూ మంచంమీదనుంచి లేస్తున్న బలరాం, గాభరాగా తలుపుతెరిచాడు. కోదండరావుగారు లోపలికి వస్తూ, "ఏమిటోయ్ ఇంకా లేవలేదా ? మీ ఆఫీసు పది గంటలకే కదా ? రోజూ తెల్లారే సరికి లేచేవాడివి కదా, రాత్రి నాటకంమహాత్యం ఏమిటది ?" అన్నారు నవ్వుతూ.

"అవునండి. రాత్రి .... నాటకం .... వేశాము" అని అంటూ కళ్ళు నులుముకొని, అలమారులో ఉన్న పళ్లపొడిపొట్లాం తీశాడు.

"చాలా బావుందోయ్, నాటకం. నీ పోర్షను చాలా అద్భుతంగా ఉంది. నువ్వు ఇంత బాగా పొడ్తావని తెలియనే తెలియదూ. నీదీ, రాజ్యలక్ష్మి పోర్షనూ చాలా బాగా పోషించారు. మును పెప్పుడూ నువ్వు నటించడం చూడలేదు. ఇదే మొదటిసారా ?"

"అవునండి."

"చాలా బాగుంది. నాకు నాటకాలంటే చాలా సరదా. రాజ్యలక్ష్మి నాటకకళాసమితిలో నేనూ ఒక మెంబర్నే. ప్రతి నెలా వాళ్ళు వేసే నాటకానికి విధిగా హాజరవుతాను. ఇన్నాళ్లూ వేసే హీరో కన్నా నీ నటన చాలా బావుంది. నువ్వు అభివృద్ధిలోకొస్తావు. అందులో రాజ్యలక్ష్మి శిక్షణ అంటే వేరే చెప్పాలా ! నిన్న రాత్రి నాటకం చూసిన దగ్గర్నుంచీ, ని న్నభినందించాలని అనుకున్నాను. అసలు గ్రీన్ రూములోకే వద్దా మనుకున్నాను. కానీ, అప్పటికే చాలా ఆలస్యమైంది. ఎలాగా ఇంటికి వస్తావుకదా అని వచ్చేశాను. నువ్వు రాత్రి రెండు గంటలదాకా రాలేదు. తరువాత పడుకున్నాను. నువ్వెప్పుడొచ్చావో నాకు తెలియదు."

"నేను వచ్చేటప్పటికి నాలుగు గంట లయిందండి. ఆ సీన్లూ, డ్రెస్సులూ అన్నీ జాగ్రత్తగా పెట్టెలలో సర్ది, ఎక్కడి వక్కడ వుంచితేగాని ఆవిడ ఒప్పుకోదు. అందుకని ఆలస్యమైంది."

"అలాగా. సరే కానీ. స్నానం అదీ కానిచ్చి వంట ప్రారంభించు. నేను అలా వెళ్తా" అని కోదండరావుగారు బలరాం గదిలోంచి బయటికి వచ్చి తన హాలులోకి వెళ్ళి, బట్టలు మార్చుకొని బయటికి వెళ్లారు.

బలరాం మొహం కడుక్కొని, స్నానానికి బయల్దేరాడు. అతను స్నానం చెయ్యడానికి పెరట్లో కొళాయి వద్దకు వెళ్లాలి. బలరాం ఆ ఇంట్లో ముందు గది అద్దెకు తీసుకొని మూడురోజు లయింది. అతను సాధారణంగా తెల్లవారుఝామున అయిదింటికి లేచి స్నానం చేస్తాడు. తరువాత సంధ్య వార్చుకొని, కాఫీ త్రాగి, వంట ప్రారంభిస్తాడు. అతనికి చాలా ఛాదస్తం ఉంది. వంట మడిగా చేసుకుంటాడు.

౭౭-వ పేజీ చూడండి

క్రితం రెండు రోజుల్లోనూ అతను పెరట్లోకి వెళ్లే సమయానికి ఎవరూ ఉండేవారు కారు. కాని ఆవాళ అతను వెళ్లేటప్పటికి ఆ కొళాయి వద్ద అప్పుడే స్నానంచేసి, బిందెతో నీళ్లు పట్టికెళ్తున్న ఒక పద్దెనిమిదేళ్ల యువతి కన్పించింది.

ఒకే ఒక చూపులో బలరాం, ఆ అమ్మాయి చాలా అందమైనదనీ, బొట్టు లేకపోయినా మొహం కళగా ఉంటుందనీ గ్రహించాడు. ఆ అమ్మాయి కూడా బలరాం వైపు చూసి, తల వంచుకొని, నిబ్బరంగా బిందె తీసుకొని వాళ్ల వంటింటిలోకి వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి వెళ్లిపోయిం తరువాత బలరాంకి కంగారుపుట్టింది. అరెరె ! ఆడపిల్ల స్నానం చేస్తూంటే తను వచ్చేశాడే ! సైగా వచ్చిన వాడు సిగ్గుపడడం, తప్పుకోవడం—లాటి పనులేమీ చెయ్యలేదే ! కనీసం వెనక్కి వెళ్లడంలాటిదైనా చెయ్యలేదే ! బలరాంకి సందేహం వచ్చింది, సిగ్గుపడడం లాంటివి చెయ్యాలా ? ఆ అమ్మాయి చెయ్యాలా ? ఆ అమ్మాయి, తను స్నానం చేస్తూంటే పరాయి మగాడు వచ్చాడు కదా, కాస్త కంగారు పడద్దూ ? అబ్బే ! అటువంటి దేమీ లేక పోగా, పరిచయమైన వ్యక్తిని చూసినట్టు చూసి వెళ్లిపోయింది.

బలరాం స్నానంచేస్తూ ఆ అమ్మాయి చూసిన చూపునుగురించి ఆలోచించాడు. అది చిన్న చూపు. కాని అందులో ఒక చిన్న విశేషం ఉంది. ఒక మనిషి 'ఎవరా ?' అని చూసి గుర్తుపట్టడానికి సరిగ్గా రెండున్నర సెకన్లు పట్టచ్చు. ఆ అమ్మాయి మరొక్క సెకను ఎక్కువ చూసింది. అంతే. బలరాంకి ఆడవాళ్లవైపు చూడడం అలవాటు లేదు. అతనికి ఇరవైనాలుగేళ్ల వయస్సొచ్చింది. ఇంతవరకూ అస్ఖలిత బ్రహ్మచారిగా గడిపాడు. అతని జీవితంలో స్త్రీనిగురించి ఈమాత్రం ఆలోచించడం ఇదే మొదటిసారి.

స్నానం ముగించుకొని వచ్చి, సంధ్య వార్చి, కాఫీ త్రాగేటప్పటికి తొమ్మిది గంట లయింది. గబగబా వంట చేసుకుని ఎలాగో కొంచెం ఆలస్యంగా ఆఫీసుకు చేరుకొన్నాడు. బలరాం ఉద్యోగంలో ప్రవేశించి నాలుగేళ్లు అయింది. ఒక కంపెనీలో టైపిస్టు పని చేస్తున్నాడు.

ప్రస్తుతం బలరాం ఏకాకి అనే చెప్పాలి. అతనికి పెళ్లి కాలేదు. తలితండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. అతనికి సుమారు పదిహేనేళ్లు వచ్చే వరకూ కొంత సహాయకారిగా ఉన్న బాబాయి చనిపోయాడు. బంధువు లెవ్వరూ ఏనాడూ అతన్ని చేరదియ్యలేదు. అతనికి 'నా' అన్నవాళ్లెవరూ లేరు — ఒక్క రాజ్యలక్ష్మి తప్ప. రాజ్యలక్ష్మి అతని ఆత్మబంధువు.

జీవితంలో చిన్నప్పటినుంచీ కష్టాలే తప్ప సుఖమనేది ఎరుగడు బలరాం. అతని బాబాయి, చిన్నతనంలో చేరదీసాడు అతన్ని. కానీ, దురభ్యాసాలవల్ల బాబాయి బికారై పోయాడు. అప్పటికి బలరాంకి పన్నెండేళ్లు. బాబాయి భార్య చనిపోతూ భర్తను, ఎక్కడ ఉంటాడో గుర్తుచెప్పి, పిల్చుకు రమ్మని బలరాంని పంపింది. అదే మొదటిసారి

# వాడిన పూలు వికసించాయి

9వ పేజీ తరువాయి

రాజ్యలక్ష్మిని బలరాం చూడడం. ఎందుకంటే బాబాయి రాజ్యలక్ష్మి ఇంట్లో ఉన్నాడు. రాజ్యలక్ష్మి తల్లికీ, బాబాయికీ పరిచయం. బాబాయి యింటికి వచ్చేటప్పటికి పిన్ని చనిపోయింది.

బలరాం ఆ యేడే హైస్కూల్లో చేరాడు. స్కూలుకు డబ్బు లేదు. కానీ పుస్తకాలకీ, భోజనానికీ, బట్టలకీ డబ్బు కావాలి. బాబాయి పరిస్థితి చాలా హీనంగా ఉంది. బలరాం, వారాలు కుదుర్చుకొని, భోజనసమస్య పరిష్కారం చేశాడు. కాని బట్టలు లేక, చాలా యిబ్బంది పడేవాడు. కొంతమంది ఉదారులు, బలరాం మంచిబుద్ధి చూసి కొద్దికొద్దిగా సాయం చేసేవారు. బలరాం అబద్ధమాడడు. చెడ్డపని చెయ్యడు. దేనికీ కక్కుర్తి పడడు. దొంగతనం చెయ్యడు. ఏపని చెప్పినా, విశుద్ధమనస్కతతో కాయశక్తులా కష్టపడి పనిచేస్తాడు. డబ్బుతో జరుపవలసిన ఏ వ్యవహారమైనా, ఒక్క దమ్మిడి వారలేకుండా చేసుకొస్తాడు.

హైద్రాబాదులో టాంగా ఎక్కి వెడుతున్నా డొకాయన. బండి బోల్తాపడింది. అంతేకాక ఆయన గుర్రం కింద చిక్కుకుపోయాడు. "లే, తప్పుకో!" అని కసిరాడు.

"నాకు తెల్గురాదు;" అని సకిలించింది గుర్రం.

ఎస్. రంగధామరావు (సికింద్రాబాదు)

రాజ్యలక్ష్మి వేశ్య యింట్లో పుట్టింది. బలరాం బాబాయి ఆమె తల్లిని కొన్నాళ్లు ఉంచుకున్నాడు. ఆ అభిమానంవల్ల బాబాయికి రాజ్యలక్ష్మి తల్లి చాలా సాయం చేసేది. రాజ్యలక్ష్మికి అప్పుడు ఇరవై ఏళ్లుంటాయి. బలరాంను చూస్తూనే సదభిప్రాయం ఏర్పరచుకొంది. బాబాయి ద్వారా అతని బుద్ధిమంతనం, సత్ప్రవర్తనా, కష్టాలూ విని అతని కేదైనా సాయం చెయ్యాలనుకుంది.

బలరాం, రాజ్యలక్ష్మి ఇంటికి వెళ్లి బాబాయిని పిల్చుకు వచ్చినవాడే అది వేశ్యగృహమనీ, వారు పతితస్త్రీలనీ తెలుసుకున్నాడు. అతని వయస్సు చిన్నదైనా వారి వృత్తికి సంఘం దృష్టిలో గౌరవం లేదనీ గ్రహించాడు.

ఒకనాడు బలరాం తమ వీధివెంట వెళ్తూంటే రాజ్యలక్ష్మి పిల్చింది. బలరాం ఆమె యింట్లోకి వెళ్లాడు. అతని చొక్కాకి భుజంమీద చిరుగుంది. బట్టలు నీరుకావి పట్టి ఉన్నాయి. అతనికి రోజూ రాత్రి బట్టలుతికి ఆరేసుకోవడం అలవాటు. అంతే కాదు. రోజూ సాయంకాలం కోవెలకి వెళ్లి దేవుడికి దండం పెట్టడం కూడా అలవాటే, రాజ్యలక్ష్మికి ఆ విషయాలు జ్ఞాపకమొచ్చాయి. బలరాంని చదువు గురించీ, అతని భోజనంగురించీ అడిగింది.

ఆమె అడిగిన ప్రశ్న లన్నిటికి బలరాం చక్కగా జవాబు లిచ్చాడు. పదమూడేళ్ల బలరాంని చూసి, రాజ్యలక్ష్మి తన కటువంటి తమ్ము డొకడుంటే బాగుండుననుకొంది. తన సోదర వాత్సల్యమంతా బలరాం మీదే చూబిద్దామనుకొంది.

రాజ్యలక్ష్మి రెండు పదిరూపాయల నోట్లు తీసుకొచ్చి బలరాం చేతిలో పెట్టబోయింది. "వద్దు" అని బలరాం పుచ్చుకోలేదు. సిగ్గుపడుతున్నాడేమోనని "బట్టలు కుట్టించుకో" అంది. బలరాం తీసుకోలేదు. రాజ్యలక్ష్మికి కొంచెం కోప మొచ్చింది. తను అతని స్థితిని చూసి జాలిదల్చి సాయం చెయ్యబోతుంటే, అంత హీనస్థితిలో ఉండి కూడా వద్దని అనటం బలరాం ప్రవర్తన ఆమెకు ఆశ్చర్యం కలిగింది.

"ఎందుకు తీసుకోవూ ? మాదగ్గర తీసుకోకూడదా ?" అంది మనస్సులో రోషాన్ని అణచుకొంటూ రాజ్యలక్ష్మి.

బలరాం మాట్లాడకుండా ఒక నిముషం వూరుకొని "వెళ్తా" నని చెప్పి వెళ్లిపోయాడు. రాజ్యలక్ష్మికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఈ చిన్న కుర్రాడిలో ఉన్న ఆత్మాభిమానం, తన మనస్సులో అతనంటే తనకున్నజాలిని మాయంచేసి, అతనంటే గౌరవం ఏర్పరచుకొనేట్లు చేసింది తన డబ్బుతో తన ఆధిక్యం చూపించదల్చుకుంది. అతను తననీ, తన డబ్బునీ కూడా తృణీకరించాడు. అటువంటి వ్యక్తిని రాజ్యలక్ష్మి చూడటం అదే మొదటి సారి

ఆనాటినుంచీ, రాజ్యలక్ష్మికి బలరాం అంటే చాలా గౌరవం. బలరాం మొదట్లో రాజ్యలక్ష్మిని, ఆమె పతి అని ఇతరుల నోట విని, ఎక్కువగా గౌరవించకపోయినా, బాబాయి ఆమెగురించి చెప్పిన మాటలవల్లా, తనంటే ఆమె చూపే వాత్సల్యంవల్లా, ఆమెనుగురించి క్రమంగా తన అభిప్రాయం మార్చుకొని, ఆమెతో చనువుగా తిరగనారంభించాడు. అంతేకాక బలరాంకు చిన్నప్పటినుంచీ స్వతంత్రభావా లున్నాయ్. ఎవరేం చెప్పినా, అతను తను నమ్మినదానినీ, తనకు నచ్చినదానినే ఆచరిస్తాడు. అందువలన ఇతరులు చెప్పిన చెడ్డకన్నా రాజ్యలక్ష్మిలో తను స్వయంగా చూసిన మంచికే ఎక్కువ ప్రాముఖ్యం నిచ్చాడు. తత్ఫలితంగా ఇద్దరిమధ్యా సోదర సోదరీ అనుబంధ మేర్పడింది.

బలరాం తరుచుగా తెనుగుపండితుడైన రామశర్మగారింట్లో ఉంటూ ఆయనను అత్యంత గురుభావంతో అనుసరిస్తూండేవాడు. రామశర్మగారు సదాచారసంపన్నుడూ, వివేకి. ఆయన శిక్షణలో బలరాంకు ఈ రెండూ అబ్బాయి. వారాలు కుదుర్చు

కొన్నప్పుడు కూడా, మడి జరిగే ఇళ్ళలోనే వారాలు కుదుర్చుకునేవాడు.

తన పదిహేనవ యేట బాబాయి పోయినదగ్గర్నుంచి పూర్తిగా తన కాళ్ళమీదే నిలబడవలసి వచ్చింది, బలరాంకు. రాజ్యలక్ష్మి సానుభూతి తప్ప ప్రపంచంలో బలరాంకు సాయపడేదేమీ లేదు. అయినా బలరాం అధైర్యం చెందకుండా, చిన్న క్లాసు కుర్రాళ్లకు ట్యూషన్లు చెప్తూ, ఆ డబ్బుతో తను బట్టలు పుస్తకాలూ కొనుక్కొంటూ ఎలాగో స్కూలుఫైనలు అయిందనిపించాడు. అతరువాత హిందీ, టైపూ ఈ రెండు నేర్చుకుంటూ, ఉద్యోగంకోసం అన్వేషించేవాడు.

ఈ సమయంలోనే రాజ్యలక్ష్మి తన పేరుతో ఒక నాటక కళాసమితి ప్రారంభించింది. దానికి గుమాస్తాగా నెలకు ఇరవై రూపాయలజీతం మీద బలరాంని నియమించింది. బలరాం అందు కంగీకరించాడు. తను ప్రత్యక్షంగా సాయంచేస్తే అతను అంగీకరించడని, పరోక్షంగా ఈ ఏర్పాటు చేసింది.

రాజ్యలక్ష్మికి నాటకకళ అంటే చాలా అభిమానం. ఆమె భావాలు చాలా ఉన్నతమైనవి. ఆమె నొక జమీందారు ఉంచుకున్నాడు. ఆయనకు వివాహం లేదు. ఆమే, అతనూ భార్యాభర్తలులా మెలుగుతారు. అయినా ఆమె స్వేచ్ఛ కత డెన్నడూ అడ్డు రాడు. ఆమె ఏది కోరితే దాన్ని తెచ్చిస్తాడు.

ఆమె చాలా పుస్తకాలు చదివింది. ప్రత్యేకంగా పండితులకు డబ్బిచ్చి వారి దగ్గర కావ్యాలూ, నాటకాలూ, పురాణాలూ మొదలైనవి చదువుకొంది. ఎంతో జ్ఞానం సంపాదించింది ఆమెకు భగవద్భక్తి కూడా హెచ్చు. సంస్కరణాభిలాష ఎంతో ఆమెలో ఉంది. ఆమె అంటే ప్రజలకు గౌరవం. గాంధీజీ ఉపదేశాలన్నీ పాటించాలని చూస్తుంది. ఖద్దరు ధరిస్తుంది. రాట్నం వడుకుతుంది.

రాజ్యలక్ష్మి వివేకం కొన్ని కుటుంబాల్ని కాపాడింది. సాధారణంగా వేశ్యలవల్ల అనేక కుటుంబాలు నాశన మవుతాయి. కాని ఆమె తనకు అటువంటి అపఖ్యాతి రాకుండా కాపాడుకొంది. ఒకసారి ఒక అర్హాధికారి ఆమెను తనతో కలిసి ఉండమని కోరాడు. అతను వివాహితుడనీ, అతని భార్య చిన్న వయసుతో నున్న చక్కని చుక్క యనీ రాజ్యలక్ష్మికి తెలిసింది. రాజ్యలక్ష్మి ఆయనకు తన భార్యలో కన్పించిన లోప మేమిటని ఆయన నడిగింది. ఆయన ఏవో కొన్ని విషయాలలో తమ దంపతు లిద్దరకూ పొసగలేదని చెప్పాడు. రాజ్యలక్ష్మి ఆయన భార్యను కలుసుకొంది. ఆ భార్యాభర్తలిద్దరూ సుఖంగా కాపురం చేసేట్టు చూసింది.

అనేకులకు అనేక విధాల ఉపకారం చేసేది. ఎవరైనా కష్టాలలో ఉన్నారన్నా, ఆకలిదప్పులతో బాధపడుతున్నారన్నా ఆమె చూసి సహించలేక పోయేది. వారి కేదోవిధంగా సాయం చేసేది. వూరిళ్ళు కాలిపోయి అలమటించే జనానికి, తుఫాను దెబ్బకు ఇళ్ళు కూలిపోయి నిరాశ్రయులైన జనానికి అన్నదానం, వస్త్రదానం మొదలైనవి జరిపించ టానికి ముందంజ వేసేది.

ప్రజలయొక్క దరిద్రాన్నీ, బాధనీ చూస్తూ, ఆ సమయంలో గుండె నిబ్బరంతో పనిచేసినా తరు

# వాడిన పూలు వికసించాయి

వాత రాత్రంతా వారికోసం కన్నీరు కారుస్తూ గడిపేది. ఒక్కొక్కప్పుడు తనకింత నికృష్ట జన్మ ఇచ్చాడని, భగవంతుణ్ణి దయావిహీనుడని నిందించేది. మరొకప్పుడు తనకు భోగభాగ్యా లిచ్చి, కొంతవరకూ నైనా బీద బిక్కికి సహాయం చెయ్యడానికి అవకాశ మిచ్చాడని భగవంతుడికి ధన్యవాదా లర్పించేది.

రాజ్యలక్ష్మి ప్రియుడైన జమీందారుగారు ఒక పెద్ద హాలు కట్టించి నాటక కళాసమితి కిచ్చారు. వూరిలోని ప్రముఖుల నందర్నీ అందులో మెంబర్లుగా చేర్చి, వారి విరాళాలతో ప్రతినెలా ఒక నాటకాన్ని ప్రదర్శించాలనే ఆశయంతో రాజ్యలక్ష్మి ఈ సమితిని ప్రారంభించింది. ఈ సమితి

---

ఒక చిన్నపిల్లవాడు ఒకచోట ఏడవటం చూచి, "ఏమి" టని అడిగాడు పెద్దమనిషి.

"మా అక్కయ్యకు వారం రోజులు సెలవు లిచ్చారు. మా కివ్వలేదు!" అని పిల్లవాడన్నాడు.

"ఎందు కివ్వలేదు?"

"అసలు నేను స్కూలికే వెళ్ళటంలేదు!" అన్నాడు పిల్లవాడు ఏడుస్తూ.

టి. ఓ. ఇ. (బొంబాయి)

---

ద్వారా ఉత్తమ కళాకారులకు తగిన సన్మానం జరిపించాలనీ, యువకళాకారులకు తగిన ప్రోత్సాహ మివ్వాలనీ, నూత్న కళోపాసకులకు తగిన శిక్షణ నివ్వాలనీ ఆమె ఉద్దేశించింది. బలరాం ఈ సమితికి గుమస్తా పని చేస్తూ, ఉత్సాహంతో అనేక నాటకాల నేర్పాటు చేస్తూండేవాడు.

క్రమంగా బలరాంలో కూడా నాటకాలలో వెయ్యాలనే వాంఛ ప్రబలమవసాగింది అది గమనించి రాజ్యలక్ష్మి, ముందు అతను ఒక స్థిరమైన ఉద్యోగం సంపాదించుకొన్న తరువాత ఆ విషయం ఆలోచించవచ్చునని, అంతవరకూ అతని కోరికను తీర్చే విషయం వాయిదావేసింది. ఆమె మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. బలరాంకు టైపిస్టు ఉద్యోగం దొరికిన నాలుగేళ్లకు ఒక సాంఘిక నాటకంలో హీరోగావేసే అవకాశ మిచ్చింది.

బలరాంది చక్కని అవయవపుష్టి గల విగ్రహం. వేషం వేసినప్పుడు అతనితో మంచి కళ ఉట్టిపడుతూ ఉంటుంది. శాకుంతల నాటకంలో అతని చేత దుష్యంతుడి పాత్ర వేయిద్దా మనుకొంది రాజ్యలక్ష్మి కాని బలరాంకి శృంగారభావాల్ని అభినయించడం బొత్తిగా చాతకాదని రిహార్సల్సులో కనిపెట్టి ఆ ప్రయత్నం విరమించింది ఆమె. ఒక సాంఘిక నాటకంలో దేశభక్తుడైన యువకుడుగా నటించడానికి అవకాశమిచ్చింది అతనికి.

కొంతవరకూ రిహార్సల్సు జరిగి తన అసమర్థత వలన ఆగిన శాకుంతల నాటకంలో దుష్యంతుడి పాత్ర వెయ్యాలని బలరాంకి చాలా పట్టుదలగా ఉంది.

బలరాం ఇంతకుముందు ఉంటున్న గది, ఆ యింటియజమానికి అవసరమైనందున కాళీ చేయవలసి వచ్చింది. అంతకన్నా కాస్త అద్దె ఎక్కువైనా మంచి గదికోసం వెతుకుతూ కోదండ రావుగారి ఇంటికి వెళ్లాడు, వారింట్లో ముందు గది అద్దె కిస్తారని తెలిసి. బలరాం చాలా బుద్ధిమంతుడనీ, సదాచారపరాయణుడనీ విని కోదండ రావుగారు అతనికి ఏమాత్రం సంశయించకుండా తమ ముందు గది నిచ్చారు. అతను ప్రవేశించిన రెండు మూడు రోజుల్లోనే. అతను నాటకంలో వెయ్యడం, రాజ్యలక్ష్మి నాటక సమితిలో పనిచేస్తున్నాడని తెలియడం, ఈ బ్రహ్మచారిని స్వంత సోదరుడిలా చూసుకొంటుంది ఆమె అని వినడంతో కోదండరావుగారికి బలరాం అంటే ఎక్కడలేని అభిమానమూ పుట్టుకొచ్చింది.

ప్రొద్దున్న భోంచేస్తూ "అమ్మాయ్! మాలతీ, బలరాంకి పాలెవరు పోస్తున్నారో? ఈ వూళ్లో గొల్లవాళ్ళు పోసేపాలల్లో నీళ్లపాలే ఎక్కువ. ఎలాగా మన గేదె పూటకు రెండు శేర్లు పాలిస్తోంది. అన్నీ మనకు అవసరంలేదు గాబట్టి, ఒక పావుశేరు అతనికిద్దాం" అన్నారు కోదండరావుగారు, కూతురు మాలతిని పిల్చి.

ఉయ్యాలలో ఏణ్ణర్థం పిల్లద్ని వూపుతూ జోకొడుతున్న మాలతి అనే యువతి "అలాగే నాన్నా" అంది.

సాయంకాలం బలరాం ఆఫీసునుంచి వచ్చి, గది తలుపు తీసి హుషారుగా కూనిరాగం తీస్తూ కాఫీ పెట్టుకుందామని స్టవ్ వెలిగించి నీళ్ళు పెట్టాడు. పొద్దున్న కొళాయి దగ్గర, ఆ యింటివారి అమ్మాయిని చూసిన దగ్గర్నుంచీ, బలరాం వూహలోకంలోనే విహరిస్తున్నాడు. అతనికి ఈమధ్యనే స్త్రీ, పురుషుడు, ప్రేమా అన్న విషయాలమీద మనస్సు పోతోంది. దానికి ముఖ్యకారణం, రాజ్యలక్ష్మి అతనితో "ఎన్నాళ్లిలా బ్రహ్మచారిగా ఉంటావ్? మంచి అమ్మాయి నొకర్తెని చూసి పెళ్లిచేసుకో, బాబూ" అని అంటూఉండడం. పొద్దున్న తను చూసిన అమ్మాయిలాటి అమ్మాయిని పెళ్లి చేసుకోవా లనుకున్నాడు బలరాం. ఆ అమ్మాయిలో ఉట్టి అందమే కాదు. ఏవో వూహకందరాని లోతులు ఆమె కళ్లల్లో కనిపించాయి. ఆమె తల వంచుకొని వెళ్లి పోయిన తీరులో ఏవో విషాద మధురభావాలు కన్పించాయి బలరాంకి. స్త్రీలు గంభీరంగా ఉండాలనీ, విరగబాటూ, పెడసరం మొదలైనవి కలిగిఉండకూడదనీ బలరాం

ఉద్దేశం. ఉట్టి పుణ్యానికి పకపక నవ్వుతూ విరగబడి పోయే అమ్మాయిల్ని చూస్తే బలరాంకి వళ్లు మంట. అలా లేకుండా నిదానం, శాంతం, సహనం ప్రదర్శించే స్త్రీ అంటే అతనికి చాలా గౌరవం. బలరాం ఊహలో, తను పొద్దున్న చూసిన అమ్మాయి చాలా మంచి అమ్మాయి అయిఉండా లనుకొన్నాడు.

స్టవ్‌మీద నీళ్లు పెట్టి ఆలోచిస్తున్న బలరాం, తలెత్తేటప్పటికి, ఒక పదకొండేళ్ల అమ్మాయి ఒక గ్లాసుతో పాలు తెచ్చి టేబిలుమీద పెట్టడం చూసి, "ఏమిటి విశేషం ?" అని ప్రశ్నించాడు ఆ అమ్మాయిని. ఆ అమ్మాయి కోదండరావుగారి అమ్మాయని అతనికి తెలుసు.

"మా అక్కయ్య ఇమ్మంది" అని చెప్పి వెళ్లి పోయింది, ఆపిల్ల.

బలరాం నవ్వుకున్నాడు. బహుశా ప్రొద్దున్న తను చూసిన అమ్మాయి పంపిఉంటుంది. చిక్కని పాలు. తరువాత కోదండరావుగారి ద్వారా తెలుసుకో వచ్చు అసలు విషయం అని, ఆ పాలతో కాఫీ కలుపుకు తాగాడు. కాఫీ చాలా బావుందనిపించింది.

సాయంకాలంపూట ఒకసారి రాజ్యలక్ష్మి వద్దకు వెళ్లడం బలరాంకి అలవాటు. రాత్రి తొమ్మిది గంటలవరకూ రిహార్సల్సు గాని, లేక నాటక కళా సమితికి సంబంధించిన ఇతర కార్యకలాపాలు గాని చూసుకొని అప్పుడు తిరిగి తన గదికి వచ్చి భోజనం చేయడం అతని కలవాటు. వంట రెండు పూటలకూ ఒకసారే ప్రొద్దున్నే చేసేస్తాడు.

మళ్లీ బట్టలు వేసుకొని బయల్దేరదా మనుకుంటూంటే, చంటిపిల్లాడి నెత్తుకుని ఆ చిన్నమ్మాయి మళ్లీ వచ్చింది.

ఆ పిల్లాడిని చూస్తూంటే బలరాంకి ఎంతో ముచ్చట వేసింది. తన చేతుల్లోకి తీసుకొంటూ "మీ తమ్ముడా ?" అని అడిగాడా పిల్లని.

"మా అక్కయ్య కొడుకు" అంది ఆ అమ్మాయి.

బలరాం నిర్ఘాంతపోయాడు. తను చూసిన అమ్మాయి వివాహితా ! ఒకవేళ ఆ అమ్మాయి కాక ఇంకోఆమేమో ?" మీ రెంతమంది అక్కచెల్లెళ్ళు ?" అని అడిగాడా అమ్మాయిని.

"ఇద్దరం. నేనూ, మా మాలతక్కయ్యా" అంది ఆ అమ్మాయి.

తను ఎంత పొరపాటు చేసినదీ తెలిసి బలరాం చాలా నొచ్చుకున్నాడు. ప్రొద్దున్న తను చూసి నమ్మాయికి మెడలో ఏమీ లేకపోవడంవల్ల అవివాహిత అనుకొన్నాడు. తను బహుశా సరిగా చూసి ఉండడు.

"మీ బావగారి దేవూరు ?" అని, అడిగాడు తన తత్తరపాటును ఆ అమ్మాయి ఎక్కడ కనిపెడుతుందో నని, ధోరణి మార్చడానికి బలరాం.

"మా బావ చచ్చిపోయి రెండేళ్ళయింది" అని చెప్పి ఇంతలో "వాణీ" అని లోపల్నుంచి వాళ్లక్కయ్య పిలవడంవల్ల పిల్లణ్ణి తీసుకొని లోపలికి వెళ్లిపోయింది ఆ అమ్మాయి.

హఠాత్తుగా పిడుగుపడినా అంత చలించడేమో, బలరాం ! ప్రొద్దుటనుంచి తనమనస్సు నాక్రమించిన యువతి, వివాహిత, విధవ, పసి బిడ్డ తల్లి. ఒకవైపున ఆమె స్థితికి ఆమెమీద జాలి, తను ఆమెనుగురించి ఆలోచించి పాపం చేసేనేమో నన్న భీతి మరొకవైపునా మనసును వ్యాకుల పరుస్తుండగా, గది తలుపు తాళంవేసి రాజ్యలక్ష్మివద్దకు బయల్దేరాడు.

నాటక కళాసమితి మందిరంలో, స్టేజికి దిగువగా నాలుగు కుర్చీలూ, ఒక టేబిలూ వేసి ఉన్నాయి. ఒక కుర్చీమీద రాజ్యలక్ష్మి కూచొని ఏదో చదువుకుంటోంది. వేరొక కుర్చీమీద రాజారావు గారు, అంటే రాజ్యలక్ష్మి ప్రియుడైన జమీందారుగారు, సిగరెట్టు తాగుతూ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. రాజారావుగారు చాలా అందమైన మనిషి. మొహంలో జమీందారీ కళ ఉట్టిపడుతూ ఉంటుంది. నిజానికి అందంలో ఆయన ముందు రాజ్యలక్ష్మి పూర్తిగా తీసికట్టు. ఆమె కనుముక్కు తీరు బాగుంటుంది గాని, రాజారావుగారితో మాత్రం సరిపోరదు. ఆయనకు నలభై యేళ్ళుంటాయి. బలరాం, వాళ్లిద్దరూ మవునంగా కూర్చోడం చూసి, ఏదో విశేషం ఉందని పసికట్టి, తన మానాన తను నాటక కళాసమితి అక్కౌంటు పుస్తకాలు ముందర

---

ముద్దాయి గుండె నిబ్బరం, సాహసం గడుగ్గాయి తనం, గడుసుతనం..." అని ప్రారంభించారు జడ్జీగారు.

ముఖస్తుతి మంచిది కాదని మీకు తెలీనట్టుంది!" అన్నాడు ముద్దాయి మందలింపుగా.

టి. వి. రంగరావు (నెల్లూరు)

---

వేసుకొని రాసుకు కూచోడం ఆరంభించాడు. రాజ్యలక్ష్మి తలెత్తయినా అతనివైపు చూడలేదు.

అయిదు నిముషా లయింతరువాత రాజారావు గారు "బలరాం, నువ్వెప్పుడైనా కాశీ, రామేశ్వరం మొదలైన తీర్థయాత్రలు చేశావా ?" అని అడిగారు. హఠాత్తుగా తీర్థయాత్రలప్రసక్తి ఎందుకు వచ్చిందో బలరాంకి బోధపడలేదు.

"లేదండీ" అన్నాడు

"ఒకసారి మనం తీర్థయాత్రలు చేసి రావాలోయ్ ఈ ప్రపంచమంతా మాయతో నిండి ఉంది. కాస్త అప్పుడప్పుడు భగవంతుణ్ణి కూడా స్మరించాలి. అందుకని త్వరలోనే తీర్థయాత్రలకు బయల్దేరాలనుంది. నువ్వు కూడా కొన్నాళ్ళ సెలవుపెట్టి రాకూడదూ ?" అన్నారు రాజారావు గారు.

"అలాగే ప్రయత్నిస్తాను. అక్క కూడా వస్తుందా ?" అని అడిగాడు బలరాం. రాజ్యలక్ష్మిని అక్క అంటాడు అతను.

"అబ్బే ! ఆవిడెందుకు వస్తుందోయ్ ? ఆవిడకిదే కైలాసం, ఇదే వైకుంఠం. పైగా, దేవుడి దగ్గరకు నే నెందుకు వస్తాను ? నా దగ్గరకే దేవుడు రావాలంటుంది. ఆవిడ" అని రాజ్యలక్ష్మి కేసి చూశారు. ఆమె ఏమీ మాట్లాడలేదు. రాజారావు గారు లేచి "సరే వెళ్లొస్తా" అని బయల్దేరారు. ఆయన విధిలేక వెళ్తున్నట్లు కన్పించారు.

రాజారావుగారు నాలుగడుగులు ముందుకు వేశాక, తనకు వస్తున్న నవ్వును ఆపుకొంటూ రాజ్యలక్ష్మి "పనసపళ్ళు తేవడం మర్చిపోకండి" అంది ఆయన్ని ఉద్దేశించి, ఆయన దిగులుగా తల ఆడిస్తూ "అలాగే" అని వెళ్లిపోయారు.

"ఏమిటక్కా, విషయం ?" అని బలరాం ఆమెను అడిగాడు.

"ఏమీలేదు బాబూ. వాళ్ళ గ్రామంనుంచి 'పొలాలన్నీ వర్షపు నీరుతో నిండిపోయాయి. రైతులు ఎంతో అలమటిస్తున్నారనీ, ఒక్కసారి ఆయన్ను రమ్మని' మూడుసార్లు కబురొచ్చింది. ఈయన ఇక్కణ్నుంచి కదలరు. 'ఒక్కసారి వెళ్ళి వాళ్లపరిస్థితి చూసిరండి. లేకపోతే మీతో మాటాణ్ను' అని అన్నానని, తీర్థయాత్రలకు వెళ్ళి పోతానని బెదిరిస్తున్నారు. చివరి కెలాగో బయల్దేరి వెళ్లారు" అంది రాజ్యలక్ష్మి నవ్వుతూ.

బలరాం కూడా నవ్వి "బాగానే ఉంది" అన్నాడు. రాజారావుగారికి రాజ్యలక్ష్మి అంటే ఎంత అభిమానమో బలరాంకు తెలుసు.

"అన్నట్టు మన నాటకం హడావుడిలో అడగడం మర్చిపోయాను, నీ కొత్త గది ఎలావుంది ? సదుపాయంగా ఉందా ?" అని అడిగింది రాజ్యలక్ష్మి బలరాం వైపు చూస్తూ.

"బాగానే ఉంది కానీ .... " అని ఆగాడు బలరాం అతనిలో ఏదో చిన్న ఆవేదన ప్రారంభమైందని గ్రహించింది రాజ్యలక్ష్మి.

"ఏం బాబూ ?" అని సానునయంగా అడిగింది.

ఇంతలో నాటక కళాసమితి నటీనటులు కొందరు రావడంవల్ల ఆ సంభాషణ అంతతో ఆపి, ఆ క్రితం రోజు నాటకంగురించి మాట్లాడసాగారు. నటీనటులంతా బలరాం చాలా బాగా నటించాడనీ మెచ్చుకున్నారు. కొత్త నాటకంలో కూడా అతనే హీరోగా వేస్తే బాగుంటుం దన్నారు. తాము వెయ్యబోయే నాటకంలో అందరికి పాత్రల నిర్ణయంచేసి, వారి పోర్షన్లు వ్రాసిన పుస్తకా లిచ్చి పంపేసరికి రాత్రి తొమ్మిదిగంట లయింది. బలరాం రాజ్యలక్ష్మి మిగిలిపోయారు. బలరాం తను కూడా లేచి వెళ్దా మనుకుంటూంటే "ఇవాళ శనివారం కదా. నీకు పాలూ, పళ్ళూ తెప్పిస్తాను, కాస్సేపు కూచో" అంది రాజ్యలక్ష్మి

"అరె. ఆ సంగతే మర్చిపోయానే ప్రొద్దుటి హడావుడిలో."

"ఏమిటా హడావుడి ?"

"అబ్బే ! ఏం లేదూ" అని కాస్సేపాగి బలరాం ఏదో ఆలోచిస్తున్నట్లు మొహం పెట్టి "నేను యివాళ ఒక పాపకార్యం చేశానక్కా" అన్నాడు దిగులుగా.

"ఏమిటది బాబూ ?" అనడిగింది రాజ్యలక్ష్మి.


"నేను యివాళ ప్రొద్దున్న స్నానం చెయ్యడానికి వెళ్లినప్పుడు మా యింటాయన పెద్దమ్మాయిని చూసి, ఆమె అందంగా ఉందని మనస్సులో ఏమేమో పాపపు టూహాలు వూహించాను. కాని

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

**PAKCO** పాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్ ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : LAMP  **K. S. SHIVJI & CO.** (Estd. 1903)

Phone : 22017  పోస్టుబాక్స్ నెం. 6, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

టెలి: రైజింగ్ సన్  ఫోను: 1392.


ప్రఖ్యాతి గాంచిన

SNR స్పెషల్ వక్కపొడి

ఎల్లప్పుడు వాడి ఆనందించండి

సువాసన, రుచికి, ఆరోగ్యమునకు పేరుగాంచినది

మాన్యుఫ్యాక్చరర్స్: సంకా నరసింహారావు & కో. విజయవాడ-1.




★ ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ-2

# వాడినపూలు వికసించాయి

ఆమె వివాహితయనీ, భర్తను కోల్పోయిన అభాగ్యురాలనీ, ఒక పసిబిడ్డ తల్లి అని తెలిసింది. అప్పటి నుంచీ నా తప్పు నాకు తెలిసి చాలా బాధపడుతున్నాను."

రాజ్యలక్ష్మి సూటిగా బలరాంవైపు చూసి "ఆ అమ్మాయి అందమైనదేనా ?" అని అడిగింది.

"ఎంత అందమైనదైతే మాత్రం ఏం లాభం ? ఆమె అందం చూసి ఆనందించేవా రెవరు ?" అన్నాడు విచారంగా బలరాం.

"బాబూ, నీకు హృదయముందా ?" అని రాజ్యలక్ష్మి అడిగింది.

బలరాం ఆశ్చర్యంతో "అదేమిటక్కా, అలా అంటున్నావ్" అన్నాడు.

"నీకు హృదయం ఉంటే ఆ అమ్మాయిని వివాహం చేసుకో."

"అదెలాగక్కా. మన మతంలో అటువంటిది లేదుకదా ...."

"మతం అంటే నీకేం తెలుసు బాబూ ? సంధ్య వార్చడం, గాయత్రీజపం చేయడం తెలిసినంతమాత్రాన, మతం అంటే అంతా నీకు తెలిసిపోయిందా ? మానవజాతిలో హింసా ప్రవృత్తి పోగొట్టడానికీ, మానవజాతి కన్నీటిని తుడవడానికీ, మనుష్యులలో ఉన్న వేదనను పోగొట్టడానికీ, కరుణా స్వరూపుడైన ఈశ్వరుడి ప్రేమ కందరూ అర్హులని బోధించడానికీ మతం పుట్టింది. మనకు వెలుగు చూపించాలని ప్రయత్నించే మతం పేరుతో, ఒక స్త్రీ—ఒక జీవి—జీవితాంతం అంధకారంలో గడపాలని తీర్పు నిచ్చే హక్కు నీ కెక్కడి నుంచి వచ్చిందో చెప్పు బాబూ ?"

బలరాం రాజ్యలక్ష్మివైపు వింతగా చూసి "అయితే విధవా వివాహానికి ఒప్పుకోవాలా ?" అని అడిగాడు.

రాజ్యలక్ష్మి బలరాం వైపు చూడటంలేదు. ఆమె ఎక్కడో దూరంగా ఉన్న అదృశ్యలోకం చూస్తూ "మన సాంఘిక దురాచారాల్ని నిర్మూలించిననాడే నువ్వు మతానికి నిజమైన సేవ చేస్తావు" అంది.

"విశాలదృక్పథంతో చూస్తే నువ్వు చెప్పింది నిజమే నక్కా. కాని మన చుట్టూ ఉన్న వాతావరణం బట్టి మనం నడచుకోవాలి గదా. నేను ఒక విధవనే పెండ్లాడితే నలుగురూ నన్నూ, ఆమెనూ వెలివెయ్యొచ్చు. అప్పుడు మా ద్దైనందిన జీవితం చాలా కష్టమయం కావచ్చు. సంఘంయొక్క సానుభూతి లేందే ...." అని బలరాం అనబోతూంటే రాజ్యలక్ష్మి ఉద్రేకంతో "ఆగు" అంది. బలరాం తెల్లబోయాడు.

వణికిపోతున్న కంఠంతో, ఎర్రబడినముఖంతో "రాజ్యలక్ష్మి" ఏం మనిషివయ్యా నువ్వు ? ఎందరో మహాపురుషులుపుట్టిన దేశంలోనే నువ్వు పుట్టావా ? ఆ మహాపురుషులు కంఠమెత్తితే ప్రపంచం వారికి జోహారులర్పిస్తుందే! వాతావరణానికి జడిసి, నీ అంతరాత్మ తప్పు అని చెప్తున్నది అత

చెప్తావా ? నీలాటి ప్రబుద్ధులంతా తయారై స్త్రీలను అన్ని విధాలా అవమానపాలు చేస్తున్నారు. నీ చెల్లెలే, చిన్న వయస్సులో భర్తను గోల్పోతే ఆమె హృదయం ఎంత ఆక్రోశిస్తుందో ఆలోచించు. స్త్రీ హృదయాన్ని ఏనాడైనా అర్థం చేసుకోడానికి ప్రయత్నించావా ? భారతనారి జీవిత మంతా కన్నీటి మయమేనే ! తన కడుపు చీల్చుకు పుట్టి, తన రొమ్ము పాలతో పెరిగి, తన ప్రేమామృతాన్ని చవిజూచిన మగబిడ్డే తల్లిని అణచెయ్యాలనీ, స్వేచ్ఛ లేకుండా జీవితంలో నరకాన్ననుభవించాలనీ శాసిస్తాడే ! మీ సంస్కారమంతా ఏమవుతోందయ్యా ?" అని అంటుంటే బలరాం కళ్లమ్మట అశ్రువులు కారసాగాయి.

"నన్ను క్షమించక్కా ! ఇంకెప్పుడూ ఇలాటి తప్పుమాట మాట్లాడను. నేను మూర్ఖుణ్ణి. నీలాగ నేను ఆలోచించలేక పోయాను" అని గద్గదకంఠంతో మరి మాట్లాడలేకపోయాడు.

"నువ్వే కాదు బాబూ. లోకంలో మంచి వాళ్లంతా కొంతవరకూ చేతకానితనంతో కూడి ఉంటారు. వారిలో సమర్థత ప్రవేశింపచేసి, వారి మంచిని వెలికి తీసుకురావడం చాలా కష్టసాధ్యమైన పని. గాంధిజీ స్వాతంత్ర్యం కావాలని అనక ముందే, కోట్లాది భారతీయులలో ఆ వాంఛ, దానికి తగిన త్యాగశీలతా ఉన్నాయి. అయినా గాంధిజీ వచ్చి, వారిలోంచి దాన్ని వెలికితీసేలోగా అది కన్పించలేదు. కానీ వారంతా మరికొంచెం బుద్ధినీ, స్వతంత్రాలోచననూ ఉపయోగించివుంటే గాంధిజీ అవసరమే లేకపోను. కానీ వారలా చెయ్యలేదు. గాంధిజీ వచ్చారు. అనేక విధాలుగా మన భావాల్ని కొత్తపంథాల్లో నడిపించారు. అయితే ఆయన మనకు కొత్త సత్యమేమీ బోధించలేదు. ఆయన ప్రమాణంగా తీసుకున్నవి ప్రపంచంలో పురాతనమైన మతగ్రంథాలు. అయితే ఆయన చేసినదల్లా మనల్లో ఉన్న జడత్వాన్ని పోగొట్టి చైతన్యాన్ని ప్రవేశపెట్టారు. సాంఘికంగా మనలో గొప్ప విప్లవానికి తగిన పునాదీ, చక్కని బాటా కూడా ఆయన వేశారు. నీలాంటి యువకులంతా సంఘాన్ని ఆ నూతన మార్గాల్లో తీసుకువెళ్లాలి. అంతేగాని పిరికితనానికి స్థానమివ్వకూడదు" అంది రాజ్యలక్ష్మి.

బలరాం రాజ్యలక్ష్మివైపు చూసి, "నిజమే అక్కా. నువ్వు చెప్పింది నిజం. ఇకనుంచి నా జీవితం ఏదోవిధంగా సంఘసేవ కుపయోగిస్తాను. ఇంత వయస్సువచ్చినా నా జీవితంలో మంచి పనేదీ చెయ్యలేకపోయానని విచారిస్తున్నాను. ఇప్పుడు నా కళ్లు తెరిచావు. నీ ఉపదేశం వ్యర్థం కాలేదని నువ్వే తెలుసుకునేట్టు చేస్తాను" అన్నాడు.

రాజ్యలక్ష్మి "మంచిదే బాబూ ! కానీ సంఘసేవ అనేది ఉద్రేకంతో చెయ్యవలసింది కాదు. ఉద్రేకం అనేది చెడ్డవే కాక మంచిని కూడా పెడమార్గం తొక్కిస్తుంది. నీ చుట్టూ ఉన్న హృదయాలలో ఉన్న వేదనని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. అదే నిజమైన మానవసేవ" అంది. బలరాం మవునంగా తలూపాడు.

రాజ్యలక్ష్మి యిచ్చిన పాలూ, పళ్లూ తీసుకొని, బలరాం ఆమెవద్ద సెలవు పుచ్చుకొని ఇంటికి వెళ్లేటప్పటికి రాత్రి పన్నెండు గంట లయింది. కోదండ రావుగారి యిల్లు నిశ్శబ్దంగా ఉంది. తన గది తాళం తీసి లోపలికి వెళ్లి పక్కమీద పడుకొని రాజ్యలక్ష్మి మాటలగురించి ఆలోచిస్తూ నిద్రపోయాడు.

బలరాం వెళ్లిన చాలాసేపటివరకూ రాజ్యలక్ష్మి ఆలోచిస్తూ కూచుంది.

బలరాం మర్నాడు తన మామూలు అలవాటు ప్రకారం అయిదుగంటలకు లేచి కాలకృత్యాలు తీర్చుకుని సంధ్య వార్చుకొనేసరికి మళ్లీ చిన్నమ్మాయి గ్లాసుతో పాలు తెచ్చిచ్చింది. బలరాం నవ్వుతూ "ఈపూట కూడా పాలు తెచ్చావా, వాణీ" అన్నాడు.

వాణి నవ్వి, జవాబు చెప్పకుండా వెళ్లిపోయింది. బలరాంకి పూటపూటా పాలెందుకు పంపిస్తున్నారో తెలియదు. అతను రోజా పావుశేరుపాలు కొనుక్కుంటూండేవాడు. కోదండరావుగారి ధర్మమా అని ఈ రెండు పూటలూ పాలు కొనుక్కోనక్కర లేకుండా పోయింది.

బలరాం కాఫీ త్రాగి, అత్తెసరు, కుంపటి మీద పడేసి భగవద్గీత చదువుతూ కూచున్నాడు. కోదండ రావుగారు, చంటి పిల్లాడి నెత్తుకుని గదిలోకి వచ్చారు. "ఏమిటోయ్ విశేషాలూ ?" అని పలకరించారు.

"నిన్నా, ఇవాళా వాణి పాలు తెచ్చిచ్చింది" అన్నాడు బలరాం.


"ఆఁ. అదే చెప్దామనుకుంటున్నాను. మా గేదె పూటకు రెండు శేర్లు పాలిస్తోంది. అన్ని పాలు మా కక్కరలేదు. అందుకని నీ కో పావుశేరు పాలు ఇమ్మని ఉండమన్నాను."

"రక్షించారు. బయట నీళ్లపాలే గాని మంచి పాలు దొరకవు. మీరు కావాలంటే మరో అణో, బేడో ఎక్కువే తీసుకోండి."

"ఛా. ఛా. డబ్బుమాటే ఎత్తవద్దు. మేం డబ్బు కోస మిస్తున్నా ననుకున్నావా ? మనలో మనకి అటువంటి తేడా ఉండకూడదు" అని ఆయన గట్టిగా అనేటప్పటికి బలరాం ఏమీ అనలేక పోయాడు.

"మీ మనవడి పేరేమిటి ?" అనడిగాడు కోదండ రావుగారి చేతుల్లో ఉన్న పిల్లడిని చూస్తూ.

"వీడా. వీడిపేరు రామేశం. వాళ్లమ్మ ముద్దుకు రమేశ్ అని పిలుస్తుంది." అని కొంచెం వివరంగా "వీడు తల్లి కడుపులో పడగానే వాళ్ల తండ్రి హఠాత్తుగా మశూచి వచ్చి చనిపోయాడు. అప్పుడు వీడి తల్లికి పదిహేనోయేడు. ఏం చెయ్యమంటావ్ ? కర్మ ! దాని కిప్పుడు పద్దెనిమిదో ఏడు



తప్పోంది దాని అందం, తెలివితేటలూ, అన్నీ బూడిదలో పోసిన పన్నీరైపోయాయి. ఏదైనా చదువు చెప్పించి కొంత వ్యాపకంలో పెట్టాలని చూస్తున్నాను. లేకపోతే ఎప్పుడూ దిగులుగా ఉంటుంది" అన్నారు.

"తప్పకుండా అలాగే చెయ్యండి" అన్నాడు బలరాం.

"ఎవర్నయినా మంచి హిందీ మాష్టర్ని చూడాలి."

"మీ కభ్యంతరం లేకపోతే, నేనే చెప్తాను. నేను హిందీలో 'ప్రవీణ్' పాసయ్యాను. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారి అమ్మాయిచేత విశారదకు కట్టించాను. ఇంకా ముగ్గురు విద్యార్థులకు కూడా చెప్తున్నాను."

"అయితే ఇంకేం. నా బెంగ తీరింది. కాస్త మా అమ్మాయిలకు కూడా చెప్పి పుణ్యం కట్టుకో" అని ఆ విషయం కూతురుతో చెప్పడానికి లోపలికి వెళ్లాడు.

తనకి ఉచితంగా పాలు సప్లయి చేస్తున్నందుకు కోదండరావుగారి ఋణం ఎలా తీర్చుకోవడమా ? అని ఆలోచిస్తున్న బలరాంకు ఈ విరా... ప్పాదయం తెలికయింది

మరునాటినుంచీ మాలతి ... దగ్గర హిందీ నేర్చుకో నారంభించింది. ఆమెకు కొంత వరకూ ఇదివరకే వచ్చు. అందువలన ఆమెచే 'మధ్యమ' కు కట్టించాలని నిర్ణయించాడు బలరాం.

మూడు నెలలు గడిచాయి.

బలరాం ... నాటకంలో హీరోగా వేసి అందరి మన్ననల్నీ అందుకున్నాడు. ఆ నాటకం చూడటానికి మాలతి వచ్చింది. ఆ నాటకంలో ఒక చోట 'హీరో' 'హీరోయిన్' ని తన చేతులో కళ్ళు మూస్తాడు. అప్పుడు హీరోయిన్, తన కళ్ళు మూసిన హీరో చేతుల్ని తన చేతులో పట్టుకొని ప్రేమను చూపిస్తూ, ఎదురుగా ఉన్న కుర్చీమీద అతన్ని కూచోపెట్టాలి. ఆ సన్నివేశంలో బలరాం నటన అందరికీ నవ్వు తెప్పించింది. ఎందుకంటే, బలరాంకు స్త్రీని తాకడం అంటే భయం. రిహార్సల్సులో రాజ్యలక్ష్మి అతనికనేకసారులు ఎలా చెయ్యాలో ఎంత బోధపరచినా అతనికి బంగారు పోలేదు. దానికి తోడు ఆ హీరోయిన్ వేసే స్త్రీ, హేమలత అనే వేశ్య. ఆమె బలరాంని అల్లరి పెట్టాలనే ఉద్దేశ్యంతో, నటన పేరుతో అతని చేతిని గట్టిగా పట్టుకుని వదలకుండా నొక్కుతుండేది. బలరాం మనస్సులో ఎంత బాధపడ్డా, పైకేమీ అనలేకపోయేవాడు. ఎందుకంటే గట్టిగా తనేమైనా అంటే రాజ్యలక్ష్మి తనని వేషమే వెయ్యద్దంటుందేమో నన్న భయంవల్ల.

నాటకంలో సరిగ్గా ఆ సన్నివేశంలో హీరోయిన్‌ని తాకవలసి వచ్చినప్పుడు, బలరాం కంగారుపడడం సభికులు కనిపెట్టారు. దానికి తగ్గట్టు హేమలత అతని చేతులు గట్టిగా నొక్కింది. బలరాంకి కోపం కూడా వచ్చింది. మెల్లగా హీరోయిన్‌కి మాత్రం వినిపించేట్టు "అబ్బ ! వదులు" అన్నాడు.

# వాడిన పూలు వికసించాయి

స్టేజి దగ్గరగా ఉన్నవాళ్ళకి వినిపించి వాళ్ళు నవ్వుకున్నారు. మాలతి నవ్వింది. వాణి, ఆమెను "ఏమే అక్కా ? ఎందుకు నవ్వుతున్నావే ?" అని అడిగింది.

"మేష్టారికి హీరోయిన్ అం... భయంలా గుందే" అంది మాలతి నవ్వుతూ.

మర్నాడు పాఠం చెబుతున్నప్పుడు వాణి బలరాంని "మేష్టారూ, మీకు నిన్న నాటకంలో హీరోయిన్ అంటే భయం వేసిందాండి ?" అని అడిగింది, మాలతి గతుక్కుమని, చెల్లెలు వేపు కోపంగా చూసింది.

బలరాంకి వాణి ప్రశ్న అర్థంకాలేదు. "ఎవరన్నారు అలా ?" అని అడిగాడు, సందర్భం తెలియక. మాలతి తల వంచుకుంది

---

**రావు అంటే నేను**

కంపెనీ ఫోనుమోగింది. "హలో! రావుగారున్నారా ?" అని అడిగారు టెలిఫోను చేసినవారు.

"లేరు బయటకెళ్లారు !"

"హలో, రావుగారున్నారా ?"

"లేదండీ, కొట్టుకెళ్లారు ?"

"హలో మిమ్మల్నే రావుగారు కావాలండీ !"

"నేనే, మాట్లాడుతున్నాను."

బి. సి. (మద్రాసు)

---

"మా అక్కయ్య చెప్పిందండి" అంది వాణి.

"ఛీ ! నోరుమూసుకో" అని చెల్లెల్ని కసిరింది మాలతి.

బలరాం నవ్వాడు. "ఫరవాలేదులే. నాకు భయమేసిన మాట నిజమే నాది చాలా భయ స్వభావం" అన్నాడు.

వాణి అక్కవైపు కోపంగా చూసింది. మాలతేమీ అనలేదు. బలరాం మనస్సులో ఏవో భావాలు మెదిలాయ్. తనలో తను అనుకుంటున్నట్టుగా 'నాది భయస్వభావం కాబట్టే మనస్సులో ఉన్న మాటను ఎప్పటికీ బయటపెట్టలేక పోతున్నాను" అన్నాడు.

మాలతి 'ఏమిటది' అన్నట్టు అతని వైపు చూసింది.

బలరాం బరువుగా నిశ్వాస వదలి పాఠం చెప్పడం ప్రారంభించాడు. ఇంతట్లో వాణి తల్లి, వాణిని పిలవడంవల్ల వాణి తను యింట్లోకి వెళ్లింది మాలతీ, బలరాం ఇద్దరే మిగిలారు.

మాలతి "ఇందాక మీ రన్నమాట నా కర్థం కాలేదు" అంది.

బలరాం ఒక్క నిముషం ఆలోచించాడు. చివరకు ధైర్యం తెచ్చుకొని "ఏమీలేదు మాలతీ, నువ్వంగీకరిస్తే నిన్ను వివాహ మాడదా మనుకొంటున్నాను" అన్నాడు వణుకుతున్న కంఠంతో.

మాలతి తెల్లబోయింది. తరువాత "అది అసంభవం. మీరు నామీద ఎంత దయ చూపించదల్చినా, మా నాన్నా, అమ్మా, సంఘం ఒప్పుకోరు" అంది.

"అవన్నీ నేను చూసుకుంటాను. నాకు కావలసింది నీ అంగీకారం" అన్నాడు బలరాం. ఇంతలో వాణి ప్లేటునిండా లడ్డూలు, జిలేబీ, కారాబూందీ, బజ్జీలు తీసుకొచ్చి "మేష్టారూ ఇవాళ మా రమేశ్ పుట్టినరోజు. మీరు ఇవి తీసుకోవాలి" అని ఆ పళ్ళెం బల్లమీద పెట్టి, కాఫీ ...డానికి

... అంటే నా కిష్టం. ...డ బాధ్యతంతా నేను సంతోషంతో స్వీకరిస్తాను. నీ నిర్ణయ మేమిటో చెప్పు మాలతీ" అని ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

మాలతి కళ్లవెంబడి నీళ్ళు కారుస్తూ "మీ యిష్టం" అంది ఇంతలో వాణి కాఫీ తీసుకు వచ్చింది. మాలతి అక్కడినుంచి లేచి వెళ్లిపోవాలనుకుంది. ఆమె లేవబోతూంటే బలరాం 'ఒక్క నిముషం కూర్చో మాలతీ" అన్నాడు. వాణి లోపలికి వెళ్ళిపోయింది.

మాలతి ఆగి ఏమి టన్నట్టు అతనివేపుచూసింది.

బలరాం "ఇవేళ రాత్రే మీ నాన్నగారితో చెప్దామనుకుంటున్నాను" అని అంటూంటే "నువ్వేమీ చెప్పక్కర్లేదోయ్, నా కన్నీ తెలుసు" అంటూ కోదండరావుగారు గదిలో ప్రవేశించారు. ఆఫీసునుంచి సరాసరి ఇంట్లోకైనా వెళ్లకుండా వస్తూ.

మాలతి "నాన్నా" అని దీనంగా, కళ్లమ్మట నీళ్ళు కారుస్తూ అంది.

ఆశ్చర్యపోతున్న బలరాంతో "నిన్న రాత్రి నాటకానికి వచ్చినప్పుడు రాజ్యలక్ష్మి, రాజారావూ నన్ను వారింట్లోకి ఆహ్వానించి ఈ విషయం చెప్పారు. రాజ్యలక్ష్మి చాలాసేపు వాదించిన పిమ్మట, మాలతికి నీతో పునర్వివాహం జరపడానికి నేను అంగీకరించాను. ఇవాళ నా ముఖ్య స్నేహితు లిద్దరు ముగ్గురితో కూడా సంప్రదించాను. వాళ్ళకూడా ఇది తప్పక జరగవలసిందే నన్నారు. ఎల్లుండి రిజిస్ట్రాఫీసులో ఈ పెళ్లి అయిందనిపిద్దాం" అని కోదండరావుగా రన్నారు.

బలరాం "కోదండరావుగారూ మీ రింత సహృదయు లనుకోలేదు" అన్నాడు.

కొత్త బట్టలు తొడుక్కున్న రమేశ్‌ని వాణి ఎత్తుకువచ్చి "నాన్నా రమేశ్‌కి కొత్తబట్టలు తొడిగించాను" అని కోదండరావుగారి కివ్వబోతూంటే బలరాం తన చేతుల్లోకి తీసుకొని "ఇకనుంచి వీడి భారమంతా నాది" అన్నాడు, కోదండరావుగారు నవ్వారు. ★